ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శుక్రవారం | 04 అక్టోబరు, 2024 | పేజీలు : 5

## నియోజకవర్గ అభివృద్ధిపై మరోమారు మంత్రి ఉత్తమ్ మార్క్

### ఐటిఐ కళాశాల శాశ్వత భవన నిర్మాణానికి రూ.14.35 కోట్ల నిధులు విడుదల



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** నియోజకవర్గ అభివృద్ధిపై మరోమారు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభివృద్ధి మార్క్ పడింది. ఎంతో కాలంగా డిమాండ్‌లో ఉన్న పారిశ్రామిక శిక్షణా సంస్థ ( ఐటిఐ)ని మంజూరు చేయించడంతో పాటు శాశ్వత భవన నిర్మాణానికి గాను రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి రూ.14.35 కోట్ల నిధులను గురువారం విడుదల చేయించారు. ఎలక్ట్రిషియన్,ఫిట్టర్,డ్రాఫ్ట్స్‌మెన్, డిజిల్ మెకానిక్,వెల్డర్ కోర్సులలో శిక్షణ నిమిత్తం ప్రారంభిస్తున్న ఈ నూతన ఐటిఐతో ఈ ప్రాంత నిరుద్యోగులకు ప్రయోజకరంగా మారనుంది. మొత్తం ఐదు కోర్సులలో 216 మంది విద్యార్థులతో ప్రారంభం కానున్న ఐటిఐకి ప్రిన్సిపాల్‌తో సహా,8 మంది పోస్టులను మంత్రి ఉత్తమ్ సిఎం రేవంత్‌రెడ్డితో ఒప్పించి మంజూరు చేయించారు. గతంలో మంత్రి ఉత్తమ్ మంజూరు చేయించిన అడ్వాన్డ్ ట్రైనింగ్ సెంటర్ సమీపంలో రామస్వామి గుట్ట వద్ద కొత్తగా మంజూరు అయిన పారిశ్రామిక శిక్షణా సంస్థ నెలకొల్ప నున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

# ప్రజా సమస్యలపై వినతుల వెల్లువ

### క్యాంపు కార్యాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతులు సమర్పణ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి వినతులు వెల్లువెత్తాయి. గురువారం పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నల్లగొండ పట్టణంతో పాటు నియోజకవర్గానికి చెందిన ప్రజలు వివిధ సమస్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

**ఎంబిబిఎస్ విద్యార్థినికి ఆర్థిక సహాయం..**

నల్లగొండ పట్టణంలోని 47వ చెందిన ఎంబిసిఎస్ విద్యార్థి నిమ్మ యశ్వనితకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రూ. 60 వేల ఆర్థిక సహాయం అందజేశారు. హనుమకొండలో ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న యశ్వనిత పేద కుటుంబం కావడంతో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.మంత్రి వెంటనే స్పందించి యశ్వనిత చదువు కోసం రూ. 60 వేల ఆర్థిక సహాయాన్ని క్యాంప్ కార్యాలయంలో విద్యార్థిని, విద్యార్థిని తల్లి మంగకు అందజేశారు.

**గోల్డ్ షాపుల స్థల వివాదాన్ని త్వరలో పరిష్కరిస్తాం :**



**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** ప్రకాశం బజార్‌లో కొన్నేళ్లుగా వివాదంలో ఉన్న గోల్డ్ షాపుల స్థల వివాదాన్ని 15 రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. పట్టణంలోని ప్రకాశం బజార్లో 75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మార్కెట్ ను గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మటన్ మార్కెట్ లోని షాపులను నిజంగా వృత్తి చేసుకునే వారికే కేటాయిస్తామని ఇంకా ఎవరైనా షాపులు రానివారు ఉంటే వారికి కూడా వేరే స్థలంలో షాపులు కట్టించి ఇస్తామన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో స్లాటర్ హౌస్ నిర్మాణానికి స్థలం చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా మూడు కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన బొట్టుగూడ పాఠశాలను డిసెంబర్‌లో ప్రారంభిస్తామని పట్టణాభివృద్ధి తో పాటు, పేదలకు, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం అని ఇందుకు 50 ఎకరాల స్థలాన్ని చూశామని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ బాబా తదితరులు ఉన్నారు.





## ప్రేమ వివాహానికి ఒప్పుకోలేదని మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ప్రేమించిన అమ్మాయితో ప్రేమ వివాహానికి ఒప్పుకోలేరేమోనని తీవ్ర మనస్తాపంతో యువకుడు ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పోచంపల్లి పట్టణంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎస్సై భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు చిలుక శ్రీకాంత్(22) పోచంపల్లి మండలంలోని గాంధీనగర్ 9వ వార్డు నివాసి. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మృతుడు ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. తన మేన మామ కూతురి ప్రేమలో పడ్డాడు. తాను ప్రేమించిన అమ్మాయి కుటుంభ సభ్యులు తన ప్రేమ వివాహం ఒప్పుకుంటారో లేదో అని తీవ్ర మనస్థాపం చెంది బుధవారం అందరూ వీధి వారంతా బతుకమ్మ పండుగ ఆటలు నిమగ్నమై ఉన్న సమయంలో ఇంట్లో వారు కూడా బతుకమ్మ ఆటలో లీనమై ఆడుతున్న క్రమంలో ఇంట్లో ఎవరు లేనిది చూసి, ఇంటి లోపల గడియ పెట్టుకొని సీలింగ్ ఫ్యాన్‌కి రాత్రి 11 గంటల ప్రాంతంలో చీరతో ఉరి వేసుకొని చనిపోయాడు. కుటుంబానికి ఆదాయ ఆధారంగా ఉన్న తన ఎదివచ్చిన కొడుకు ఇలా మనస్థాపానికి గురై తాడుకు వేలాడుతూ విగత జీవిగా ఉన్న కొడుకును చూసి తల్లి తన సోదరుడు చుట్టుపక్కన వాళ్ళు ఆక్రందనలతో బోరున విలపించారు. వీధి మొత్తం అప్పటివరకు బతుకమ్మ సంబరాల్లో మునిగితేలిన వారందరూ ఒక్కసారిగా సంఘటన చూసి విషాదఛాయలు అలుముకుని కన్నీటి పర్యంతమయ్యారు. గురువారం మృతుడి అన్న చిలుక శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోచంపల్లి ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బునాదిగాని కాలువ పనులను పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** బునాదిగాని కాలువ పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐదు మండలాల కార్యదర్శుల, జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు, మోత్కూరు, మోటకొండూరు, వలిగొండ, అడ్డగూడూరు మండలాల్లో బునాది కాల్వ పనుల ద్వారా త్రాగు సాగునీరు అందేలా బునాదికాలువలో పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఆనాడు రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2005లో వారు ప్రారంభించి కాల్వ ఎస్టిమేషన్ ప్రకారం14 కోట్లు కేటాయించినారు. 2014లో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాడ్డాకరీ ఎస్టిమేషన్ వేసి రూ.71 కోట్లు ప్రకటించి అందులో రూ.31 కోట్లు విడుదల చేసినారు. ఆ నిధులు సరిపోక పూర్తి కాకుండా నిలిచిపోయింది. బునాది కాలువ పనులకు రూ.269 కోట్ల నిధులతో పనులు పూర్తికావని, ఈ ప్రభుత్వమైనా రూ.400 కోట్ల వరకు బునాది కాల్వ పనులకు నిధులు పెంచాలని కోరారు. ఆత్మకూరు సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, బోడ సుదర్శన్, కుస్మని హరిచంద్ర, వలిగొండ మండల కార్యదర్శి, పోలేపాక యాదయ్య, మోటకొండూరు మండల సహ కారదర్శి ఆలేటి బాలరాజు, జిల్లా మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు గుర్రం రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## బీమరిగూడెం కల్వర్ట్ నిర్మాణానికి కృషి : ఎంఎల్ఎ

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలంలోని మారుమూల ప్రాంతమైన భీమరి గూడెం గ్రామ ప్రజలకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడం, ఉన్న కాస్తో కూస్తో రోడ్డు వర్షాలకు రోడ్డు మునిగిపోయి గ్రామానికి రాకపోకలు నిలిచిపోతున్నాయని ఆవేదన చెందుతున్న గ్రామస్తులను గురువారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరామర్శించి సాధ్యమైనంత త్వరగా సంబంధిత అధికారులతో మాట్లాడి కల్వర్టు నిర్మాణానికి కృషిచేస్తానని హామీఇచ్చారు. మల్లన్న సాగర్ నుండి గంధమళ్ళ చెరువుకు వెళ్లే నీటి వల్ల రోడ్డు పూర్తిగా మునిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, త్వరలోనే సమస్యకు పరిష్కారం జరిగేలా చూస్తానని తెలిపారు. అనంతరం పీర్లపల్లి గ్రామ శివారులో మల్లన్న సాగర్ నుండి వచ్చే కెనాల్‌ను సందర్శించారు. తుర్కపల్లి మండలంలోని సంగ్యతాండ సమీపంలోని కెనాల్ నుండి వెంకటాపురం తోకచేరువును నింపేందుకు జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, ఎమ్మార్వో దేశ్య నాయక్, నాయకులు ధనావత్ శంకర్ నాయక్, చాడ భాస్కర్ రెడ్డి, మోహన్ బాబు నాయక్, రాజారాం నాయక్, సముద్రాల వెంకటేష్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.





## సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాపక్షం/యాదాద్రి : రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సి 2024 ఫలితాలు విడుదలైన సందర్భంగా భువనగిరి పట్టణంలోని వెన్నెల కళాశాలలో ఏర్పాటు చేసిన ఆయా పోస్టులకు సంబంధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే సందర్శించి పరిశీలించారు. గురువారం వెన్నెల కళాశాలలో జరుగుతున్న అభ్యర్థుల సర్టిఫికెట్స్ పరిశీలన అక్టోబర్ 5వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటివరకు మన జిల్లాకు సంబంధించి 629 అభ్యర్థులకు గాను 194 అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి అయినట్లు కలెక్టర్ తెలిపారు. కమిటీల ద్వారా ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ద్వారా సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి సత్యనారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచమంతా కమ్యూనిజం వైపే



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్‌: ప్రపంచమంతా కమ్యూనిజం వైపు చూస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు.గురువారం మండలంలోని శ్రీనివాసపురం సిపిఎం గ్రామ శాఖ మహాసభలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఇటీవల శ్రీలంకలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో మార్క్సిస్టు నేత అమర కుమార దిసనాయకే గెలుపొందడం పెట్టుబడిదారీ దేశాలకు చెంప పెట్టు లాంటిదన్నారు. అనంతరం సిపిఎం గ్రామశాఖ కార్యదర్శిగా మాదూరి నరసింహాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం,వట్టెపు సైదులు,పోసనబోయిన హుస్సేన్, శ్రీరామ్,నూకల లక్ష్మీ నరసింహ,తంగెళ్ల గోపరాజు, వెంగళ్‌రెడ్డి నారాయణరెడ్డి, శాఖమూరి శేషగిరిరావు, పారుపల్లి శ్రీను,శాఖమూరి శశికళ పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కమిటీ

ప్రజాపక్షం/భూధాన్ పోచంపల్లి: మండలంలోని శివారెడ్డి గూడెం గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. గౌరవ ముఖ్య సలహాదారులు చిలుకల సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. గౌరవ సలహాదారుడుగా చిలుకల చిన్న మల్లేష్ యాదవ్, నూతన అధ్యక్షులుగా చిలకల శివ యాదవ్, ఉపాధ్యక్షులుగా నారీ మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఎర్రగోని భాస్కర్ యాదవ్, కార్యదర్శిగా కందె రాజు యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్ష సభ్యులు గౌరవ ముఖ్య సలహాదారు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సంతోష్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



## న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టాలు



ప్రజాపక్షం/కోదాడ: దేశంలో,రాష్ట్రంలో న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని దాడులను అరికట్టేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను అమలు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్కె మూర్తి డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లోని సిటి సివిల్ కోర్టులో న్యాయవాది షేక్ ఖలీంపై ఒక కేసులో ప్రత్యర్థులుగా ఉన్నవారు గత నెల 29న దాడికి పాల్పడ్డారు.దీనికి నిరసనగా గురువారం కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్క రించి కోర్టు ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపై పోలీసులు, కక్షిదారులు, ఇతర వ్యక్తులు వరుసగా దాడులకు పాల్పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వృత్తిపరంగా నిక్కచ్చిగా వ్యవహరించే న్యాయవాదులపై దాడులు జరగడం దురదృష్ట కరమన్నారు. ఈదాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని,దాడులకు పాల్పడే వ్యక్తులపై ప్రభుత్వాలే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గట్ల నరసింహారావు, తమ్మినేని హనుమంతరావు,కాకర్ల వెంకటేశ్వరరావు, పాలేటి నాగేశ్వరరావు, రంజాన్ భాషా, సిలివేరు వెంకటేశ్వర్లు,ఏదుల కృష్ణయ్య, శ్రీదేవి,ఉయ్యాల నరసయ్య,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## కలశ స్థాపనతో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో గురువారం నిర్వహించిన కలశ స్థాపనతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ శ్రీ సంతోషిమాత, శ్రీ సత్య సాంబశివుడు, శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ మానస దేవి, శ్రీ సంతాన నాగదేవతలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. తెనాలికి చెందిన అన్నలూరి శ్రీహరిబాబు శిష్య బృందం ఆధ్వర్యంలో సంతోషిమాతను బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరణ చేసి కళశ స్థాపన, మండప ఆరాధన, గణపతి పూజ, కంకణ ధారణ, శ్రీచక్ర కుంకుమార్చన పూజ, భవాని మాలాధారణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూకా వెంకటేశం గుప్తా, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, కమిటీ సభ్యులు సోమయ్య, పాపిరెడ్డి, విద్యాసాగర్, ఆలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.

## చిత్రలేఖన విజేతలను అభినందించిన ఎంఇఒ



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విజేతలను ఎంఈవో బాలు అభినందించారు. ప్రొగ్రెస్ ఆఫ్ ఆర్ట్ బర్డ్స్ 2024 పేరిట యంగ్ ఇన్నొయస్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి బాలల వివిధ కేటగిరీ పెయింటింగ్ పోటీల్లో విజయ్ డ్రాయింగ్ క్లాసెస్ విద్యార్థులు జి.విధుర్, పి.ఆధ్య, కె.రిత్విక్‌రెడ్డి, సీహెచ్.సాయికార్తీక్‌లు బంగారు పతకాలు సాధించగా జి.హర్షిత్‌గౌడ్, కె.మాన్విత్‌రెడ్డి, సీహెచ్.శృతికీర్తన, ఆర్.దార్మిక్, తన్విక్, ఆరోహి, సాయి, అన్విత, తేజశ్రీలు జ్యూరీ అవార్డులు గెలుచుకున్నారు. 15 మంది విద్యార్థులు మెరిట్ అవార్డు, సర్టిఫికెట్లు సాధించారని చిత్రకారుడు ఇనుగుర్తి విజయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో అశోక్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంబుజా సిమెంట్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ అఖిలపక్ష పార్టీల తీర్మానం



ప్రజాపక్షం/ రామన్నపేట: రామన్నపేటలో ఏర్పాటు చేయనున్న అదాని అంబుజా కాలుష్య పరిశ్రమకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని, పరిశ్రమ నిర్మిస్తే ఉపేక్షించేది లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల కార్యదర్శి పోచబోయిన మల్లేశం, బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరు నరసింహాలు అన్నారు. గురువారం స్థానిక వివేకానంద పాఠశాలలో అఖిలపక్షాల రౌండ్ టేబుల్ సమావేశం జల్లెపెంటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామన్నపేట ప్రాంత గ్రామాలను పర్యావరణాన్ని, ప్రజారోగ్యాన్ని ధ్వంసం చేసి అదాని అంబుజా సిమెంట్ పరిశ్రమను నిర్మిస్తే ప్రజలు ప్రతిఘటించాలన్నారు. ఇప్పటికే మూసీ కాలుష్యంతో ప్రజారోగ్యం దెబ్బతింటున్న తరుణంలో సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేయడంతో భవిష్యత్తు అంధకారంగా మారుతుందన్నారు. పరిశ్రమ ఏర్పాటు చేయాలనే ఆలోచనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 23న జరిగే ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకునేందుకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, టీడీపీ నాయకులు ఫజల్, బీఎస్పీ నాయకులు గూని రాజు, డీఎస్పీ నాయకుల నకిరేకంటి నరేందర్, మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, అఖిలపక్షాల నాయకులు జమీరొద్దీన్, అప్పం లక్ష్మీ నర్సు, మేడి రవిచంద్ర, మామిడి వెంకట్‌రెడ్డి, కందుల హనుమంతు ఉన్నారు.



## ఖలీల్‌పై దాడి సరైంది కాదు

ప్రజాపక్షం/తుంగతుర్తి: హైదరాబాద్ నాంపల్లి కోర్టులో న్యాయవాది ఖలీల్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్ళపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం ఖలీల్‌పై దాడిని నిరసిస్తూ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాది ఖలీల్‌పై మాదన్నపేటకు చెందిన పోలీసులు అకారణంగా కొట్టి గాయపరిచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వారిని విధుల నుండి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జిల్లా కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ఫర్హీన్, న్యాయవాదులు బాణోతు ప్రతాప్, జిలకర చంద్రమౌళి, గుగులోతు రాజారాం నాయక్, సతీష్, అనిల్ కుమార్, వజీర్, నాగరాజు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ చైర్మన్‌గా చంద్రారెడ్డి



ప్రజాపక్షం/నూతనకల్: మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ పార్వతి సమేత శంభులింగేశ్వరస్వామి దేవాలయ కమిటీని గురువారం ఆలయ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా చూరకంటి చంద్రారెడ్డి, వైస్ చైర్మన్‌గా బత్తిని లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి అంజయ్య, కార్యదర్శిగా కొమిరెల్లి విఠల్ రెడ్డి, కార్యదర్శులు ఉప్పుల రాజలింగం, జక్కుల ఉప్పలయ్యలతో పాటు కార్యవర్గ సభ్యులుగా తీగల గిరిధర్ రెడ్డి, యాస ముత్తారెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి, అనంతుల వెంకన్న, లింగారెడ్డి, కాప రవి కుమార్, యాస శ్రీనివాస్ రెడ్డి, బండపల్లి సాగర్, దేవిరెడ్డి నర్సిరెడ్డిలను ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



ప్రజాపక్షం/నూతనకల్: మండలంలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన పలు మృతుల కుటుంబాలను తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన పాల్వాయి సుధాకర్, సోమయ్యల కుటుంబాలను గురువారం పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. అనంతరం గ్రామంలోని మిర్యాల రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు సైదులు గౌడ్, కుంట్ల చంద్రారెడ్డి, బుచ్చిరెడ్డి, పవన్ రెడ్డి, సోమయ్య, పరశురాములు, సూరయ్య, శ్రీను, లింగయ్య, పవన్, రాములు పాల్గొన్నారు.

## నేలకొరిగిన వరి పంట పొలాలు

ప్రజాపక్షం/అనంతగిరి: మండలంలో బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో పాటు గాలిదుమ్ములు రావడంతో పంట పొలాలు నేలకొరిగాయి.బాధిత రైతు శ్రీను తెలిపిన వివరాల ప్రకారం ఆరు ఎకరాల వ్యవసాయ భూమిలో వరినాటు వేశామని వరి పంట మొత్తం పొట్ట దశకు వచ్చిందని వరిపంట నేలకు ఒరగడంతో రెండు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని తెలిపారు.అకాల వర్షానికి వరి పంట నేలకొరిగి నష్టం వాటిల్లిందని వెంటనే ప్రభుత్వం న్యాయం చేయాలని, వ్యవసాయ అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.





## చిన్నారులను ఆశీర్వదించిన నెల్లికంటి

**ప్రజాపక్షం/మర్రిగూడ :** ఖుదాక్ష్‌పల్లి సిపిఐ గ్రామ శాఖ సహాయ కార్యదర్శి మేతరి యాదయ్య కుమారుల పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎరకల నిరంజన్ గౌడ్, నాయకులు పొట్ట గిరి, శ్రీనివాస్, శేఖర్‌లున్నారు.

## యువత రాజకీయాల్లో ఎదగాలి



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి:** దేశంలోని పేదల బతుకులు మారాలంటే చదువుకున్న యువత రాజకీయాల్లో ఎదగాలని, యువతకు దేశ తలరాతను మార్చే శక్తి ఉందని బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరి శంకర్ పేర్కొన్నారు. ఇటీవల బహుజన సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారిగా ఎన్నికైన మేడి వాసుదేవ్,ఎల్లారెడ్డి గూడ బిఎస్ పి గ్రామ శాఖ అధ్యక్షులుగా నియమితులైన సిరిపంగి దిలీప్ కుమార్‌లను ఆయన గురువారం ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడి అశోక్ , బిఆర్‌ఎస్ నాయకులు, మేడి రమేష్, మాదగోని సైదులు, దండు శంకర్,బోయపల్లి సాయికుమార్, మేడి బాలస్వామి, గద్దపాటి వెంకన్న, దండు శేఖర్, వడ్డేపల్లి రవి, వడ్డేపల్లి శ్రీను పాల్గొన్నారు.

## అన్నదానం పంపిణీ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ 25వ వార్డు ఇన్‌చార్జి గోదాల జానకిరాంరెడ్డి తల్లి రాజమ్మ 4వ వర్ధంతి సందర్భంగా గురువారం మిర్యాలగూడ బస్టాండ్‌లో భిక్షాటన చేస్తున్న వృద్ధులకు భోజనం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా తల్లి రాజమ్మ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు, అనాథలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కేబుల్ సాయి, తాళ్లపల్లి నర్సయ్య, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సౌండ్ బాక్సులు అందజేత

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గుర్రం లక్ష్మారెడ్డి సౌజన్యంతో గ్రామంలోని ముదిరాజ్ సంఘం సభ్యులకు రూ.50 వేల విలువగల సౌండ్ బాక్సులు, హనుమాన్ ఉత్సవ కమిటీ సభ్యులకు రూ.50 వేల విలువగల సౌండ్ బాక్స్‌లను గురువారం మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరికొండ జహంగీర్, కందుల శ్రీను, నోముల వెంకటేష్, బోదాసు బాలరాజు, చిట్టబోయిన రమేష్, చెవ్వ అశోక్, తిరుమలేష్, సంపత్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## మాల ప్రజా సంఘాల జెఎసి జిల్లా కన్వీనర్‌గా మధుబాబు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మాల ప్రజాసంఘాల జెఏసి నల్లగొండ జిల్లా కన్వీనర్‌గా నల్లగొండ పట్టణానికి చెందిన లకుమాల మధుబాబును మాల ప్రజా సంఘాల జెఏసి చైర్మన్ జాతీయ మాల మహానాడు అధ్యక్షులు గండమల్ల చెన్నయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి రవి నియమించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం జిల్లా కార్యాలయంలో మాల ప్రజాసంఘాల జెఏసి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. జిల్లా కన్వీనర్ గా లకుమాల మధుబాబు, కో కన్వీనర్లుగా చింతపల్లి బాలకృష్ణ, అంగరాజు స్వర్ణలత, నామ చక్రవర్తి తో పాటు పలువురిని ప్రకటించారు. ఈ సమావేశంలో మాల ప్రజాసంఘాల జెఏసి వైస్ చైర్మన్‌లు బేర బాలకిషన్, బూర్గుల వెంకటేశ్వర్లు, మేక వెంకన్న, గోపోజు రమేష్ బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొప్పని నగేష్, సప్పిడి సావిత్రి, యనమల్ల అనిల్, జిల్లా నాయకులు రొయ్య కిరణ్, దిండి ప్రసాద్, ముడుసు బిక్షం, రామాంజనేయులు, నాగటి సృజన్, జోసఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు లలిత, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి దామల్ల విజయ తదితరులు ఉన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కనకదుర్గ దేవాలయ నిర్మాణకర్త బంటు వెంకటేశర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డిలు అన్నారు. గురువారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలను, 24 వార్షికోత్సవాన్ని ప్రారంభించి వారు మాట్లాడారు. గ్రామం పాడిపంటలతో, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ముందుగా గ్రామ పెద్దల సమక్షంలో అమ్మవారి జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గాయం రజిత, కరుణాకర్‌రెడ్డి, గుంటి శ్రీను, గోపి, సాయన్న, దీపు, సిద్ధు, బంటు రామచంద్ర, రాజశేఖర్‌రెడ్డి, సురేష్, దేవి, ప్రసాద్, శ్రీరామ్, రేణుక, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎంపిపి





**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు మండల కేంద్రంలోని శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గా మాతను గురువారం దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మొదటి రోజు దుర్గామాత శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో మాజీ ఎంపిపి రేఖ శ్రీధర్‌రెడ్డి దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కామిశెట్టి పాండరయ్య, నీల లక్ష్మయ్య, చందా ధనుంజయ, బండారు సుధాకర్, బూర్గు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కొండమల్లేపల్లి ఎంపిడిఒగా బాలరాజురెడ్డి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** కొండమల్లేపల్లి మండల నూతన ఎంపిడివోగా బాలరాజురెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన ఎంపిడివో రాంరెడ్డి బదిలిపై చండూరుకు వెళ్ళారు. బదిలీపై వెలుతున్న రాంరెడ్డిని మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, ఎంపివో నర్సింహారావు, ఏపివో రాంచంద్రం, పంచాయతీ కార్యదర్శులు డాకునాయక్, జైహింద్, నర్సింహులు, వీరబాబు, సరస్వతి, శ్రీరాములు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబురాలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల కేంద్రంలోని సాయిప్రకర్ష ఒకేషనల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు గురువారం కళాశాలలో అటుకుల బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించుకున్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను కళాశాల ఆవరణలో ఉంచి ఆట, పాటలతో సందడి చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ఆకాడమిక్ అడ్వైజర్ కే. మల్లిఖార్జున్, ప్రిన్సిపాల్ రమావత్ రాంజీ, లెక్చరర్లు రమావత్ రాము, పాండు, గణేష్, రామేశ్వరి, స్వప్న, జైచరణ్, దినేష్, చరణ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## నందులాల్ మృతి బాధాకరం

**ప్రజాపక్షం/చందంపేట:** చందంపేట మండలం తేల్దేవరపల్లి గ్రామానికి చెందిన నేనావత్ నందులాల్ మృతి బాధాకరం అని నల్గొండ జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం తేల్దేవరపల్లి గ్రామంలో నందులాల్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మాజీ జడ్పిటిసి జర్పుల లోక్యానాయక్, బొడ్డుపల్లి కృష్ణ, గోవర్ధన్ ఉన్నారు.

## హన్యానాయక్ సేవలకు అవార్డు అందజేత




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సామాజికవేత్త ధీరావత్ హన్యానాయక్ పేద ప్రజలకు సేవలను గుర్తించి అంతర్జాతీయ గోల్డ్‌స్టార్ అవార్డును, ప్రశంసాపత్రాన్ని అందచేశారు. దుబాయ్‌లో జరిగిన అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమం టూరిజం శాఖ, వ్యాపారవేత్తలు, వ్యాపారం అభివృద్ధి అనే ఆర్థికాంశాలపై చర్చలు అనే కార్యక్రమం నిర్వహించగా సమాజ సేవా, విద్యా, వైద్యం, ఆరోగ్య సమస్యలపై స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అందులో భాగంగా మిర్యాలగూడకు చెందిన ధీరావత్ హన్యానాయక్ సేవలను గుర్తించి వారు అంతర్జాతీయ గోల్డ్ స్టార్ అవార్డులను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమాబాయి, సినీ నటి జరాఖాన్, దుబాయ్ లీడర్లు, గురువు కాలిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన డిజిటల్ కార్డుల ప్రక్రియ



**ప్రజాపక్షం/నందికొండ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ డిజిటల్ కార్డుల పైలట్ ప్రాజెక్టు ప్రక్రియ నందికొండ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, పెద్దవూర రెవెన్యూ అధికారి పావని సరోజ ప్రారంభించారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక పైలాన్ కాలనీ 11వ వార్డులో గురువారం సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 7వరకు కుటుంబ డిజిటల్ కార్డుల పైలట్ ప్రాజెక్టు ప్రక్రియ చేపట్టనున్నామని రేషన్, ఆరోగ్య సేవలతో పాటు అన్ని సంక్షేమ పథకాలను ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారానే అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రోజులో వార్డుకు 30 నుండి 40 ఇళ్ల సర్వే లక్ష్యంగా పైలట్ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ కుమార్, ఆర్ఐ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది ప్రభాకర్,కళ్యాణి, సంధ్యా, మహేష్ పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబురాలు




**ప్రజాపక్షం/ రామన్నపేట:** తెలంగాణ సాంప్రదాయానికి ప్రతిరూపంగా జరుపుకునే బతుకమ్మ వేడుకలను మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గురువారం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. ఆనందోత్సాహాలతో పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బి.యాదగిరి, ఉపాధ్యాయులు రషీద్, మురళీ, శ్రీనివాస్, నరేష్, ప్రవీణ్, జానకి, ఉమారాణి, మహాలక్ష్మి , వినోద, మానస, మమత, విజయ, కరుణ, లావణ్య, చైతన్యలత, ధనలక్ష్మి , శైలజ, శృతి పాల్గొన్నారు.

## ఎజెఆర్ ఫౌండేషన్ సహకారం

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ గ్రామానికి చెందిన జోర్క వెంకటేశం ఇటీవల అనారోగ్య కారణాల వల్ల కాలులో రక్తం గడ్డ కట్టి ఇన్ఫెక్షన్ సోకడంతో ఒక కాలు తీసివేయగా సమాచారం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి అక్కడే కూర్చుని డాక్టర్లకి ఫోన్ చేసి మాట్లాడి, బాధితుడికి మనోధైర్యాన్ని చెప్పి కృత్రిమ కాలు ఏర్పాటుకు ఎంత ఖర్చు ఐనా తాను భరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా తాను జీవన భృతి పొందేందుకు సహకరిస్తానని తెలిపారు. బాధితుని తల్లిదండ్రులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సాయిని యాదగిరి, విక్రమ్, గనేబోయిన నరసింహ, ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## భక్తి శ్రద్ధలతో బతుకమ్మ..

ప్రజాపక్షం/నందికొండ: నందికొండ మున్సిపాలిటీ ఐదో వార్డులో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎంఎల్‌సి ఎంసి కోటిరెడ్డి సహకారంతో కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి ఆధ్వర్యంలో హిల్ కాలనీ మెయిన్ బజార్ మున్నా కాంప్లెక్స్ వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఎంగిలి పూల బతుకమ్మను పేర్చిన మహిళలందరూ కలసి బతుకమ్మ ఆడిపాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్,నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ ఆదాసు నాగరాణి విక్రమ్ హాజరు కాగా వీరితో పాటు వల్లపు రెడ్డి , మంద సంజీవ య్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు మంచి కంటి కిషోర్ పాల్గొన్నారు.



ప్రభుత్వ కార్యాలయాలలో బతుకమ్మ

ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడివో కార్యాలయంలో తహశీల్దార్ జలజకుమారి, ఎంపిడివో దేవిక ఉద్యోగులతో కలిసి గురువారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల నడుమ ఆట, పాటలతో కోలాటాలు వేస్తూ బతుకమ్మ సంబురాలును ఘనంగా నిర్వహించుకున్నారు.

## హామీలను అమలు చేయాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో లఖీమ్‌పూర్ ఘటనలో అమరులైన రైతులకు రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వత్తులతో నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్య క్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమరులైన రైతుల కుటుంబాలకు పరిహారం అందించి ఆదుకోవా లన్నారు. సీఐటీయూ రాష్ట్ర నాయకుడు డబ్బికార్ మల్లేష్, సత్యనారాయణరావు, గోవింద్‌రెడ్డి, కోటిరెడ్డి, రామకృష్ణ, రాజేష్, లింగానాయక్ పాల్గొన్నారు.

## జయ ఒలంపియాడ్‌లో బతుకమ్మ వేడుకలు

ప్రజాపక్షం/ సూర్యాపేట టౌన్: జిల్లా కేంద్రంలోని జయ ఒలంపియాడ్‌లో గురువారం బతుకమ్మ వేడుక లను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్ర దాయ దుస్తుల్లో రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువులో నిమజ్జనం చేశారు. కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# డిజిటల్ సర్వే పర్యవేక్షించిన ఆర్‌డిఒ సుబ్రహ్మణ్యం





ప్రజాపక్షం/చండూరు: మునుగోడు నియోజకవ ర్గంలోని చండూరు మున్సిపాలిటీలో గల 3వ వార్డును పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న సందర్భంగా గురువారం అధికారులతో కలిసి ఆర్డీవో లక్కినేనిగూ డెంలో కుటుంబ డిజిటల్ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటీ డిజిటల్ కుటుంబ సర్వే బృందంలో మూడు టీములు పని చేస్తాయని ఒక్కొక్క టీంలో 6గురు అధికారులు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ , మర్రిగూడెం తహసీల్దార్ శ్రీని వాస్ , గట్టుప్పల తహసీల్దార్ రాములు ,చండూరు మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ , చండూరు ఎంపిడిఓ మాధవరెడ్డి, డాక్టర్ కోడి శ్రీనివాసులు , కారింగు శివలింగం పాల్గొన్నారు.

**ప్రతి ఒక్కరికి డిజిటల్ రేషన్ కార్డులు...తహశీల్దార్**

ప్రజాపక్షం/చందంపేట : నల్గొండ జిల్లా చందం పేట మండలంలో కుటుంబ డిజిటల్ కార్డుల సర్వేను మండల తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురు వారం ప్రారంభించారు. మండలంలోని అచ్చంపేట పట్టి గ్రామ పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన సందర్భంగా సర్వే బృందం ఇంటింటికి తిరు గుతూ లబ్దిదారుల వివరాలను నమోదు చేస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు బధ్యనాయక్, లోక్యనాయక్, మండల అధికారులు శ్రీను, రాజు, సైదులు పాల్గొన్నారు.

# సేఫ్టీ మోకులను గీత కార్మికులు వినియోగించుకోవాలి

ప్రజాపక్షం/చండూరు: తెలంగాణ ప్రభుత్వం గీత కార్మికులకు ఇస్తున్న సేఫ్టీ మోకులను ప్రతి గీత కార్మి కుడు వినియోగించుకోవాలని చండూరు ఎక్సైజ్ ఎస్ఐ స్వాతి, గీత పనివారల సంఘం జిల్లా ఉపాధ్య క్షుడు పల్లె శంకరయ్య గౌడ్ అన్నారు. గురువారం చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంలోని గీత కార్మికులకు సేఫ్టీ మోకుల గురించి అవగాహన కల్పించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సేఫ్టీ మోకులు ధరించి కార్మికులు తాటిచెట్టు ఎక్కి ప్రయోగం చేశారు. గీత పనివారల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పలలె శంకరయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రతి గీత కార్మికుడు తెలంగాణ ప్రభుత్వం అంది స్తున్న కాటమయ్య రక్షణ కవచంను తప్పని సరిగా



ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పోరేషన్ అధికారులు సైదులు , శ్రీను కుమార్ , నల్గొండ టీం ట్రైనర్ కాసాని సత్తయ్య, సైదులు , శంకరయ్య, సుంకరి చెన్నయ్య, బొడ్డు ముత్తయ్య, కాటపల్లి పెద్ద యాదయ్య పాల్గొన్నారు.

# సమాజంలో ఉన్న అంతరాన్ని తొలగించాలి

ప్రజాపక్షం/ నలగొండ టౌన్: సమాజంలో ఉన్న అంతరాన్ని తొలగించినప్పుడే మనుషులందరూ సమానమని డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య అన్నారు. నల్లగొండ పట్టణంలో డిటిఎఫ్ టీచర్స్ ఫెడ రేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కీర్తిశేషులు మున గాల రాములమ్మ జ్ఞాపకార్థం కార్యక్రమంలో డిటి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య పాల్గొని మాట్లా డుతూ రాములమ్మ మా నుంచి భౌతికంగా దూరమై నప్పుడు శాస్త్రబద్ధంగా కార్యక్రమం చేయకుండా మెడి కల్ కాలేజ్ కి మామ మృతదేహాన్ని ఇవ్వడం జరి గింది అన్నారు. దీని ద్వారా వైద్య విద్యార్థులకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. అమ్మ కూడా మాతో శాశ్వతంగా జీవించి ఉంటుందన్న



ఆలోచనతో కుటుంబ సభ్యులందరం కలిసి నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కుటుంబ సభ్యులు మునగాల వాణి, రేణి గుంట విమల, శ్రీరాములు, గట్ల విజయ్, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మయ్య జీవితం ప్రజా సమస్యలకే అంకితం

ప్రజాపక్షం/ రామన్నపేట: ప్రజా సమస్యల పరిష్కారానికి బొడిగె లక్ష్మయ్య తన జీవితాన్ని అంకితం చేశారని, అదేవిధంగా సీనియర్ అడ్వకేట్‌గా పనిచేస్తూ ఐలు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడిగా, మాజీ కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరు పల్లి సీతారాములు అన్నారు. గురు వారం శోభనాద్రిపురం గ్రామంలో నిర్వహించిన లక్ష్మయ్య సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లా డారు. లక్ష్మయ్య విద్యార్థి దశ నుంచే ఎస్ఎఫ్ఐలో, డివైఎఫ్ఐలో పనిచేశారని, గీత కార్మికుల, లాయర్ల సమస్యల పరిష్కారానికి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు)లో నిరంతరం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకు సుధాకర్‌రెడ్డి, ఎండి.జహంగీర్, మేక అశోక్‌రెడ్డి, ఐలు జిల్లా అధ్య




క్షుడు మామిడి వెంకట్‌రెడ్డి, రామన్నపేట బార్ అసో సియేషన్ అధ్యక్షుడు జూకంటి రవీందర్, మాజీ అధ్య క్షులు రావుల రవీందర్‌రెడ్డి, సీనియర్ అడ్వకేట్ దుశాల నరేంద్రరావు, పాల్వంచ జగతయ్య, నకిరే కంటి మొగులయ్య, యాదాసు యాదయ్య, ఎంవి.రమణ, జల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంక టేశం, పబ్బతి లింగయ్య, ఎండి.రహీముద్, గోగు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## దేవస్థాన భూమిని కాపాడుతా

ప్రజాపక్షం /నార్కట్ పల్లి : నార్కట్‌పల్లి పట్టణంలో ఆర్టీసీ డిపో పక్కన గల దసరా గుడి స్థలము వివాదస్పదంగా ఉంటున్నందున ఇటీవల మంత్రి దృష్టికి గ్రామ పెద్దలు తీసుకెళ్లారు. ఈ సంద ర్భంగా గురువారం నార్కట్‌పల్లికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ ఆర్టీసీ మంత్రితో మాట్లాడి దసరా గుడి స్థలమును దేవాలయానికి కేటాయించాల్సిందిగా ఆయన కోరారు. ఈ సంద ర్భంగా గ్రామ పెద్దలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి ఐతరాజు యాదయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, పట్టణ అధ్యక్షుడు జెర్రి పోతుల భరత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య, రాఘారావు బిక్షపతి, బ్రహ్మణపురం సత్యనారాయణ, ఎస్.కే. సమ్మద్, ఐతరాజు వెంకన్న పాల్గొన్నారు.

## డిజెల వినియోగంపై నిషేధం



ప్రజాపక్షం/నల్లగొండ : జిల్లా పరి ధిలో ఈ నెల 14 వరకు కలెక్టర్ ఉత్త ర్వుల మేరకు బహిరంగ ప్రదేశాల్లో ఉపయోగించే డిజెలతో సహా అధిక వాల్యూమ్ సౌండ్ ఎమిటింగ్ సిస్ట మ్‌ల వినియోగంపై నిషేధం విధిస్తు న్నట్లు జిల్లా ఎస్‌పి గురువారం తెలి పారు. బహిరంగ ప్రదేశాల్లో డిజెలు నుంచి ఉత్పన్నమయ్యే అధిక డెసిబెల్స్ కారణంగా మానవ ఆరోగ్యం, మానసిక ఆరోగ్యంపై ప్రభావాలు పడుతున్న కారణంగా నిషేధించడం జరిగింది ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక శబ్దం కలిగించే డిజెలను వినియోగించ రాదన్నారు. ఈ నిషేధ ఉత్తర్వులను చట్టాన్ని ఉల్లంఘించి, ఎవ రైనా వినియోగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ విషయంలో పోలీసు వారికి సహకరించాలని సూచించారు.

## విద్యుత్ అధికారి పనితీరును అభినందిస్తున్న గ్రామస్తులు

ప్రజాపక్షం/గుండాల : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల, అనంతారం వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలకు కరెంట్ స్తంబాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు నెలకొరిగిన ఘటనలు అనేకం, అయినప్పటికి గ్రామాలలో ఎక్కడైనా కరెంటు పోయిన సంఘటనలు చాలా తక్కువే అని చెప్పకోవచ్చు. ఎలక్ట్రి కల్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న లైన్‌మెన్ శ్రీధర్‌కు కరెంటుకు సంబంధించి ఎటువంటి సమస్య చెప్పినా క్షణాల్లో వచ్చి సమస్యను తీర్చడం, లో ఓల్టేజి సమస్య ఎక్కడ ఉన్నా అవస రమైన దగ్గర ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తూ , స్తంభాలు నెలకొ రిగినా, వైర్లు తెగిన సమాచారం ఇవ్వగానే పది నిమిషాల్లో సమ స్యను పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా దగ్గరుండి మరమత్తులు చేస్తూ గ్రామాల ప్రజల మన్ననలు పొందుతున్నారు. ప్రజలకు వర్షాకాలంలో కరెంటు ఇబ్బందు లను దృష్టిలో ఉంచుకొని క్షణాల్లో సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల నుండి లైన్‌మెన్ శ్రీధర్ అభినందనలు పొందుతున్నారు.

## అభ్యంతరాల స్వీకరణ

ప్రజాపక్షం/ సూర్యాపేట టౌన్: మున్సిపాలిటి పరిధిలోని విలీనమైన దురాజ్‌పల్లి, దాసాయిగూడెం, రాయినిగూడెం, పిల్లల మర్రి, గాంధీనగర్, బీబిగూడెం, కుడకుడ, కుప్పిరెడ్డిగూడెం, ఖాసీంపేట, కుసుమవారిగూడెంలో ప్రస్తుతం వసూళ్లు చేస్తున్నా ఇంటి పన్ను, నీటి బిల్లులు పెంచేందుకు కౌన్సిల్ తీర్మానం చేసి నట్లు కమిషనర్ బి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. పన్నులు, బిల్లుల పెంపుపై అభ్యంతరాలు ఉంటే మూడు రోజుల్లో ప్రజలు లిఖితపూర్వకంగా తెలియజేయాలని కోరారు.




## శవపేటిక బహూకరణ

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని కూరెళ్ళ గ్రామంలో కీ.శే ఇరుకుల్లా రామలింగయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు ఇరుకుల్ల వెంకన్న గుప్తా, శ్రీనివాస్ గుప్తా, రాంబాబు గుప్తా గ్రామపంచాయతీకి శవ పేటికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ సంతోష్ కుమార్, పంచాయితీ సెక్రెటరీ విగ్నేష్, గ్రామ పెద్దలు తాజా మాజీ వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాషబోయిన సత్యనారాయణ పాల్గొన్నారు.

## డిజిటల్ సర్వే

**ప్రజాపక్షం/భువనగిరి:** భువనగిరి పట్టణంలోని స్థానిక అర్బన్ కలనిలో రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన డిజిటల్ సర్వే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు, అధికారులు ఇంటిటికి వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు పాస్తుపుల సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు కుటుంబాలను కేంద్రం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్:** సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కమిటీ పిలుపు మేరకు 2021 అక్టోబర్ 3న మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా లిఖింపూర్ కేంద్రంలో ఉద్యమిస్తున్నటువంటి రైతులపై ఆనాటి కేంద్రమంత్రి అజయ్‌మిశ్రా కుమారుడు ఆశీస్‌మిశ్రా అక్రమంగా రైతులపై వాహనం నడపటంతో పాటు అక్కడిక్కడే నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు మరణించాడని వారికి ఎక్స్‌గ్రేషియా,ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని సంయుక్తి కిసాన్ మోర్చా కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో ఢిల్లీలో,లఖింపూర్ కేర్‌లో మరణించిన అమర రైతులకు కొవ్వతులు వెలిగించి నివాళులర్పించడం జరిగింది. కార్యక్రమంలో ఏఐకెఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు కొప్పొజు సూర్యనారాయణ,రైతు సంఘం




నాయకులు పల్లె వెంకటరెడ్డి, రాష్ట్ర రైతు సంఘం నాయకులు కంబాల శ్రీనివాస్, దుగ్గి బ్రహ్మం, గుండు వెంకటేశ్వర్లు, వట్టెపు సైదులు, జడ శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, దొంతగాని సత్య నారాయణ,యల్లావుల రమేష్,జెట్టి ప్రసాద్,మామిడి వెంకయ్య,జడ వెంకన్న, జక్కుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేల ఆరోగ్యం- జీవన ఎరువుల వాడకంపై శిక్షణ



**ప్రజాపక్షం/మోటకొండూరు:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో మోటకొండూర్ మండల కేంద్రంలో నేల ఆరోగ్యం జీవన ఎరువుల వాడకం అనే అంశంపై శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చెశారు. గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ ఏర్పాటు చెశారు. గ్రామాలలో వనరులను వివరిస్తూ, అధిక దిగుబడికి పాటించవలసిన మెళకువలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఏరువాక శాస్త్రవేత్త కే.మమత మాట్లాడుతూ వివిధ పోషకాలనందించే జీవన ఎరువులను వాడటం ద్వారా 3040% ఎరువుల వాడకాన్ని తగ్గించి ఎరువుల వినియోగ సామర్థ్యాన్ని పెంచవచ్చని తెలిపారు. వరిలో అజోల్లా వాడకం ద్వారా అధిక మొత్తంలో సేంద్రీయ పదార్థాన్ని భూమికి అందించవచ్చని, భాస్వరాన్ని కరిగిగించే బాక్టీరియాను 2 కిలోలు 200 కే.జీల బాగా మాగిన పశువుల ఎరువులో కలిపి 710 రోజులు మాగబెట్టి ఆఖరి దుక్కిలో ఒక ఎకరానికి చల్లినట్లైతే భూమిలోని భాస్వరం లభ్య స్థితిలోనికి వచ్చి నాణ్యమైన దిగుబడులను పొందవచ్చని, పప్పు జాతి పంటల అపరాల పంటలకు 200 గ్రాముల రైజాబియంను బెల్లం పాకంలో కలిపి విత్తనానికి పట్టించినట్లయితే వాతావరణంలోని నత్రజనిని స్థిరీకరించే మొక్కలకు అందిస్తుందని వివరించారు. అనంతరం ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డా.బీ.అనీల్ కుమార్ ప్రస్తుత పంటలో చేపట్టవలసిన సమగ్ర చీడ పీడల యాజమాన్యం గురించి వివరించారు. యాసంగిలో వేసుకోదగ్గ పంటలు వాటి వివరాలను రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మోటకొండూర్ గ్రామ రావేప్ విద్యార్థినిలు బిందూ, సాయి స్పందన, హర్షిత, ఉషా రాయ్ శివాని గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారుల దాడులు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** నియోజకవర్గంలో చింతపాలెం మండలం కొత్తగూడెం, ఎర్రకుంట తండాల్లో జరిపిన దాడుల్లో 360 కిలోల బెల్లం, 20 కిలోల పట్టిక, ఒక ద్విచక్రవాహనం,ఒక ఆటోను స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ జిన్నా నాగార్జునరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.దాడుల్లో గుగులోతు తులసిరాం,ధరావత్ చంటిలు ఆటో, ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న 360 కిలోల బెల్లం,20 కిలోల పట్టికను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. దాడుల్లో ఎస్ఐ దివ్య, సిబ్బంది రుక్మరెడ్డి, ధనుంజయ్,జయరాజ్,నవీన్,నాగమణి పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు తగదు

**ప్రజాపక్షం/అనంతగిరి:** హైడ్రా దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి కొండా సురేఖతో హీరోయిన్ సమంతపై అనుచితవ్యాఖ్యలు చేయించిందని తక్షణమే మంత్రి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్‌రెడ్డి గురువారం డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు కష్టపడి ఇండ్లు కట్టుకుంటే ప్రభుత్వం కనీసం కనికరం లేకుండా వేరే ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా నిర్ధాక్షిణ్యంగా ఇండ్లను కండ్ల ముందే కూల్చివేడయంతో అనేక మంది నిరుపేదలు రోడ్డు పడ్డారని పేర్కొన్నారు.

## ఈదురుగాలుల బీభత్సం



**ప్రజాపక్షం/అనంతగిరి:** మండలంలో బుధవారం రాత్రి కురిసిన గాలుల భీభత్సానికి విద్యుత్ స్తంభాలు కూడా నెలకొరిగాయి. అంతే గాక మండలంలోని రోడ్డుకు ఇరుపక్కల ఉన్న చెట్లు ఈదురుగాలులు వీచేసిరకి రహదారికి ఆటంకంగా మారాయి. మండలంలోని కొన్ని ప్రాంతాలలో వేలాడుతున్న అధికారులు, లైన్‌మెన్‌లు పట్టించుకోకపోవడం వలన ఆ దారి గుండా వెళ్లే ప్రయాణికులకు భయాందోళన కలిగిస్తున్నాయి.మండలంలోని త్రిపురవరం,వాయిలసింగారం,వసంతాపురం, ఖానాపురం, అమీనాబాద్ లాంటి గ్రామాలలో ఈదురుగాలలు భీభత్సాన్ని సృష్టించాయి. రంగయ్యగూడెం దగ్గర కాల్వలో ప్రవహించవలసిన నీరు వర్షపు నీరుతో కలసి రోడ్డు మీద పారుతున్నాయి. అన్ని స్థాయిల మండల అధికారులు సమస్యలపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో దుర్గ నవరాత్రి ఉత్సవాలు







**ప్రజాపక్షం/నూతనకల్:** మండల కేంద్రంలోని శ్రీ మాత ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గా మాతకు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కరుణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మారగాని రమేష్, ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** పట్టణంలోని కనకదుర్గా అమ్మవారి ఆలయం నందు నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మొదటిరోజైన గురువారం ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాధుని రంగభట్టాచార్యులు అమ్మవారిని బాల త్రిపుర సుందరీ దేవిగా ప్రత్యేక అలంకరణ గావించారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ రైల్వే కాలనీ శ్రీసాయిదత్త ఆశ్రమంలోని శ్రీ అష్టలక్ష్మి మందిరంలో గురువారం దేవి శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్‌లు జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ప్రతాప్, కోశాధికారి మట్టయ్య, గురుస్వామి, జానకిరాముడు, అరుణ, శారద, పద్మ, భవాని, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** పట్టణంలోని ఆర్టీసి డిపో పక్కన గల దసరా గుడి వద్ద శ్రీ కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టను గ్రామ ప్రజలు అట్టహాసంగా నిర్వహించారు. మాత స్వాములు భజన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాదాసు నరసింహ,లింగాల యాదయ్య,నాగరాజు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్:** మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డు ఎన్జీవోస్ కాలనీలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి వస్త్రాలను మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి దంపతులు సమర్పించారు.

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: మండల వ్యాప్తంగా దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలు ఎంతో భక్తిశ్రద్ధలతో మొదలయ్యాయి. శివారెడ్డి గూడెం గ్రామంలో దుర్గాభవాని యువజన కమిటీ ఆధ్వర్యంలో దుర్గా పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. పూజా కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ విగ్రహ దాత ఉప్పునూతల వెంకష్ యాదవ్, నవ రాత్రుల చీరల దాత వారాల రేవంత్ రెడ్డి, కుటుంబ సభ్యులు దీక్ష, మాలదారులు ఎరవోల శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా పోచంపల్లి పురపాలక కేంద్రంలో మార్కండేశ్వర స్వామి దేవాలయంలో, దుర్గా కమిటీ ఆధ్వర్యంలో, వినోబా మందిరం దగ్గర దుర్గా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.



## పిహెచ్‌సిలో బతుకమ్మ వేడుకలు

**ప్రజాపక్షం/హుజూర్‌నగ ర్‌రూరల్ :** ప్రకృతి పువ్వులను దేవతలుగా కొలుస్తూ కొనసాగే బతుకమ్మ సంబరాలు తెలంగాణ ఏకత్వ స్ఫూర్తిని చాటుతూ అంగరంగ వైభవంగా నిర్వహించుకునే పూల పండుగ అని డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్ అన్నారు. గురువారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో ఉత్సాహకరమైన వాతావరణంలో నిర్వహించారు. డాక్టర్ పుష్పలత, కళ్యాణి, ప్రియ,ఆరీఫ్, సిహెచ్‌వో పద్మ, పిహెచ్ఎన్ నూర్జహాన్‌భేగం, పద్మ, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మినీ రిజర్వాయర్‌గా ఏర్పాటు చేయాలి




**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం గోకారం గ్రామంలో గల రామసముద్రం చెరువును మినీ రిజర్వాయర్‌గా ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. గురువారం మండలంలోని గోకారం గ్రామంలో నిర్వహించిన సిపిఎం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గోకారంలోని రామసముద్రం చెరువునుండి నార్కట్ పల్లి వరకు నీరు సరఫరా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజ్, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, తుర్కపల్లి సురేందర్, కవీడే సురేష్, పబ్బు నారాయణ, నారీ జంగయ్య, నారి రామస్వామి, పబ్బు యాదగిరి పాల్గొన్నారు.